

బృందావన్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్



సంతపేట నాగాలమ్మ గుడి వద్ద గల బృందావన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఈ ఏడాది ఫిబ్రవరి మాసంలో నిర్వహించిన పరిచయ, ప్రథమ, మధ్యమ పరీక్షలలో విద్యార్థినీ, విద్యార్థులు ప్రథమ స్థానంలో ఉత్తీర్ణలయ్యారని బృందావన్ స్కూల్ కరెస్పాండెంట్ శైలజకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. హిందీ ఉపాధ్యాయులు ముబీనా, జాఫర్‌ఖాన్‌లు విద్యార్థులను అభినందించారు.

'ఉపాధి' క్షేత్ర సహాయకుల కొరత

ప్రజాశక్తి - యాదమరి

కూలీలకు అంతోఇంతో కడుపు నిండుతుందంటే 'ఉపాధి' పనుల పుణ్యమే.. అయితే ఈ పనులను గుర్తించడంలో ఉన్నతాధికారుల నిర్లక్ష్యం ఎంతంటే ఈసారి 50 శాతం పనులు కూడా జరగలేదన్నది వాస్తవం.. ఎందుకు జరగలేదని ఆరా తీస్తే క్షేత్రసహాయకుల కొరతని తేలింది.. ఏదిఏమైనా ఏసీల్లో ఉన్నతాధికారులు 'ఎంజాయ్' చేస్తుంటే... 'కూలీలు' పొట్ట చేతబట్టుకుని పనులు ఎక్కడుంటే అక్కడ వాలుతున్నారు..

యాదమరి మండలంలో 55వేలకు పైగా జనాభా ఉంది. 26 గ్రామపంచాయతీలు ఉన్నాయి. మండలంలో తొమ్మిది వేలకు పైగా ఉపాధి జాబ్ కార్డ్స్ ఉన్నాయి. జనాభాలో 50శాతం మందికి పైగా కూలీలే ఉన్నారు .పనులపై కూలీల్లో అవగాహన కల్పించకపోవడంతో రోజురోజుకూ గణనీయంగా కూలీల సంఖ్య తగ్గిపోతుంది మండలంలో రోజుకు 2200 మంది కూలీలకు పనులు కల్పించాలని లక్ష్యంగా నిర్ణయించిన కేవలం 800 మాత్రమే పనులు చేస్తున్నారు. దీంతో పనులు నత్తనడకన సాగుతున్నాయి. గ్రామాల్లో కూలీలకు పనులు కల్పించి వలసల నివారణకు చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఆ దిశగా దష్టి సారించడం లేదు. పథకంలో భాగంగా

50 శాతమూ పనులు జరగని వైనం




మామిడి మొక్కల పెంపకం పొలాల చుట్టూ కందకాలు తవ్వడం చేపట్టాల్సి ఉంది. జల సంరక్షణలో భాగంగా నీటి కుంటలు తవ్వకానికి ప్రాధాన్యత ఇవ్వాలి. కూలీల సంఖ్య తక్కువగా ఉండడంతో గతంలో ఏపీఓ, టిఏ,ఎఫ్ఏలకు నోటీసులు ఇచ్చారు. ఇవాళ జిల్లా స్థాయి అధికారుల సమావేశంలో యాదమరి మండలంలో ఉపాధి కూలీల సంఖ్య చాలా తక్కువగా ఉండడంతో కూలీల సంఖ్య పెంచే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మండలంలో ప్రతి శుక్రవారం గ్రామ పంచాయితీ స్థాయిలో ఉపాధి పనులపై జరగాల్సిన సమావేశాలు జరిగిన దాఖలాలు ఎక్కడా లేదు.

వేధిస్తున్న క్షేత్ర సహాయకుల కొరత

ఉపాధి పనులు సక్రమంగా జరగాలంటే క్షేత్ర సహాయకులు ఉంటేనే సాధ్యం. అయితే కొన్ని నెలలుగా పది పంచాయితీలకు క్షేత్ర సహాయకులు లేరు. 12 కమ్మపల్లి, 155 కమ్మపల్లి, తెల్ల రాళ్లపల్లి, కష్ణంపల్లి, ఓటేరిపల్లి, మోర్ దాన పల్లి, కాశి రాళ్ల , యదమరి, 184 గొల్లపల్లి, పంచాయతీల్లో క్షేత్రస్థాయికులు లేరు. మిగిలిన చోట్ల ఉన్న పూర్తి స్థాయిలో పనులపై అంచనాలు కూలీలకు అవగాహన కల్పించడం లేదన్న విమర్శలున్నాయి మరోవైపు చేసిన పనులకు బిల్లులు సక్రమంగా క్షేత్రస్థాయిలో బిల్లులు పూర్తిస్థాయిలో పెట్టకపోవడంతో కూలీలు ఆసక్తి చూపడం లేదని తెలుస్తుంది.

వెంటనే నియమిస్తాం

శివరాజ్, ఎంపిడిఒ, యాదమరి



మండల పరిధిలో క్షేత్ర సహాయకుల కొరత ఉన్నది. ఆ గ్రామపంచాయతీల్లో పూర్తిస్థాయిలో క్షేత్ర సహాయకులను త్వరలో నియామకాలు చేపడతాం. గ్రామీణ ప్రాంతాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి కూలీలకు అవగాహన కల్పించి ఉపాధి పనులు కూలీల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకుంటాం.

'స్థానిక' సంస్థలు నిర్వీర్యం : సింగంశెట్టి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్

జగన్ ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తోందని సర్పంచ్‌ల సంఘం, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య అన్నారు. మంగళవారం స్థానిక ప్రైవేట్ హోటల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా సర్పంచ్‌ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సుబ్బరామయ్య మాట్లాడుతూ కేంద్రం ప్రకటించే గ్రామ పంచాయతీల జాతీయ అవార్డులో ఒక్క అవార్డు కూడా ఏపీకి రాకపోవడంపై జగన్ ప్రభుత్వం సిగ్గుపడాలన్నారు. పక్క రాష్ట్రం తెలంగాణ 13 అవార్డులు సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. గ్రామ పంచాయతీల అధికారాలను ప్రభుత్వం హరిస్తోందన్నారు. విధులు, నిధులు అధికారాలను లాక్కొని సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రజల ఓట్లతో నెగ్గిన సర్పంచ్‌ల కన్నా సచివాలయ కార్యదర్శి, వార్డు వాలంటీర్లకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో గ్రామాల్లో సర్పంచ్‌లు ఒక్క పనీ చేయలేకపోతున్నారు. రెండేళ్ళ కాలంలో ఒక్క రూపాయి కూడా పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల కాకపోగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న గ్రాంట్లను రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు ఖర్చు చేయడం అత్యంత దుర్మార్గమన్నారు. జగన్ ప్రభుత్వం రూ.8,660 కోట్లు గ్రామ పంచాయతీల నిధులు కాజేసిందన్నారు. పంచాయతీలకు వచ్చే ఇంటి, కులాయి ఇతర పన్నులకు విద్యుత్ బకాయిలు కట్టించడం దారుమన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో గ్రామ పంచాయతీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను సాధించేందుకు సర్పంచ్‌లు పోరాటాలు, ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం వల్ల 12,918 మంది సర్పంచులు తలదించుకోవలసిన పరిస్థితి వచ్చిందని రాజేంద్రప్రసాద్ అన్నారు. లక్ష్మీ ముత్యాలరావు మాట్లాడుతూ ఎంతో కష్టపడే మనస్తత్వం, తెలివితేటలు ఉన్న సర్పంచులు మన రాష్ట్రంలో ఉన్నా ఈ రాష్ట్ర ప్రభుత్వ చేతకాని పాలనతో మన రాష్ట్రానికి ఒక్క అవార్డు కూడా రాలేదన్నారు. గ్రామ సచివాలయాలను, వాలంటీర్లను సర్పంచుల అధ్వర్యంలోకి తీసుకురావాలని, సర్పంచ్‌లు, ఎంపీటీసీ లకు రూ.15 వేలు, ఎంపీపీ, జడ్పిటిసి లకు రూ.30 వేలు గౌరవ వేతనం ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ నిధులు గతంలో ఉన్నట్లు సర్పంచులకు ఇవ్వాలని, పాత పద్ధతిలోనే పంచాయతీలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని, గత మూడున్నర సంవత్సరములుగా రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసిన గ్రామపంచాయతీల బకాయి నిధులను వెంటనే విడుదల చేయాలని సర్పంచ్‌ల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సమావేశంలో జిల్లా అధ్యక్షులు కోకా ప్రకాష్‌నాయుడు, అధ్యక్షులు చుక్కా ధనంజయ్ యాదవ్, చితూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.



సర్పంచ్‌ల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్బరామయ్య



సమన్వయంతో అంబేద్కర్ గురుకుల ప్రవేశ పరీక్ష

డిఆర్ఓ రాజశేఖర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్

2023-24 విద్యా సంవత్సరానికి బి.ఆర్.అంబేద్కర్ గురుకులంలో 5 వ తరగతి, జూనియర్ ఇంటర్‌కు ఈ నెల 23వ తేదీన నిర్వహించే ప్రవేశ పరీక్షను సంబంధిత శాఖల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్. రాజశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం డిఆర్ఓ ఛాంబర్‌లో 2023-24 విద్యా సంవత్సరానికి డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకులంలో నిర్వహించే ప్రవేశ పరీక్ష నిర్వహణకు సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా ఈ ప్రవేశ పరీక్ష నిర్వహించాలని, పరీక్ష కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని బి.ఆర్.అంబేద్కర్ గురుకులం జిల్లా కో ఆర్డినేటర్ డా.జయ భారతిని ఆదేశించారు. జిల్లాలో 7 పరీక్షా కేంద్రాలలో 5 వ తరగతి ప్రవేశ పరీక్ష ఉ.10 గం. నుండి మ.12 గం.ల వరకు, జూనియర్ ఇంటర్మీడియట్‌కు మ.2గం. నుండి సా.4.30 గం.ల వరకు నిర్వహించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖను, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టిసి అధికారు లను, పరీక్ష కేంద్రాలలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అందుబాటులో ఉండాలని వైద్య శాఖను ఆదే శించారు. సమావేశంలో చిత్తూరు డీవైఈఓ చంద్రశేఖర్, ఏపీఎస్పీడీసీఎల్ డీఈఈ శేషాద్రి రెడ్డి, ఆర్‌బీఎస్‌కే డాక్టర్ సుదర్శన్, ఆర్ఎం ఆర్టిసి సూపరింటెండెంట్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'రవీంద్ర భారతి'లో చిన్నారులకు 'డాక్టరేట్'

ప్రజాశక్తి-తిరుపతిటౌన్

చదువుతోపాటు విజ్ఞానం పెంపొందించుకోవాలని , చిన్నారులు సెల్‌ఫోన్ మోజులో చదువుపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని టిటిడి దేవస్థానం అన్నమాచార్యప్రాజెక్టు మాజీ డైరక్టర్ మేడసాని మోహన్ తెలిపారు. మంగళవారం కొర్లగుంట రవీంద్ర భారతి హైస్కూల్ నందు యుకెజి నుంచి 5 వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ఘనంగా కాన్వికేషన్‌డే నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా మేడసాని మోహన్, విశ్వం విద్యా సంస్థల, అధినేత డా,ఎన్ విశ్వనాథరెడ్డి, ప్రముఖ మెజిషియన్ విజయ కుమార్, రవీంద్ర భారతి స్కూల్ కరస్పాండెంట్ రవీంద్ర నాద రెడ్డి పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన గంగమ్మ ఆలయ పనులు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

యుద్ధప్రాతిపదికన తాతయ్యగుంట గంగమ్మ ఆలయ పనులు జరుగుతున్నాయని ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ఆలయ పనులను, రోడ్డు విస్తరణ పనులను మేయర్ డాక్టర్ శిరీషతో కలిసి పరిశీలించారు. మే ఒకటికల్లా ఆలయ పనులు పూర్తి చేసుకుని ఐదో తేదీ మహాకుంభాభిషేకం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఇ మోహన్, ఎంఇ చంద్రశేఖర్, ఎంహెచ్ఒ హరికృష్ణ, ఎసిపిలు గుణశేఖర్, షణ్ముగం, గంగమ్మగుడి ఛైర్మన్ గోపియాదవ్ పాల్గొన్నారు.

బ్యూటీషియన్ అనుమానాస్పద మృతి

తీవ్రగాయాలతో యువకుడు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్

అనుమానాస్పద స్థితిలో యువతి మృతి చెందిన సంఘటన నగరంలో చోటుచేసుకుంది. డీఎస్పీ శ్రీనివాసమూర్తి కథనం మేరకు వివరాలు... మంగళవారం సాయంత్రం 4.30 కి కొండమిట్టలోని విశాల్ మార్ట్ ఎదురుగా ఉన్న బ్యూటీ పార్లర్‌లో గొడవ జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి రాగా యువతి దుర్గా ప్రశాంతి (28) మతి చెందిందని, యువకుడు చక్రవర్తి చేతికి, మెడకు కత్తి గాయాలు ఉన్నట్లు తెలిపారు. అపస్మారక స్థితిలో రక్తపు మడుగులో ఉన్న యువకుడిని 108 ద్వారా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా మెరుగైన వైద్య చికిత్స కోసం తిరుపతికి తరలించామన్నారు. చక్రవర్తి గుంటూరు జిల్లా భద్రాద్రి గూడెం కు చెందినవాడని గత రెండు నెలల క్రితం దుబాయిలో వంట మనిషిగా పనిచేసి, 15 రోజుల క్రితం చిత్తూరుకు వచ్చి చిల్లర దుకాణం నడుపుతూ ఉండేవాడని తెలిపారు. దుర్గా



ప్రశాంతి, చక్రవర్తి కుటుంబాలకు మధ్య స్నేహం ఏర్పడి సోమవారం రెండు కుటుంబాల సభ్యులు కాణిపాకం వెళ్లి వచ్చినట్లు వెల్లడించారు. కానీ సాయంత్రం చక్రవర్తి, దుర్గాప్రశాంతి మధ్య ఏం జరిగిందో ఎవరికీ తెలియలేదని, చక్రవర్తి అపస్మారక స్థితి నుంచి తేరుకున్న తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. యువతి మతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.

ఉద్యోగుల సమస్యలపై పోరాటం తీవ్రతరం

ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పిరాజు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్

సిపిఎస్ రద్దు, ఉద్యోగుల సమస్యలపై పోరాటాన్ని తీవ్రతరం చేయనున్నట్లు ఏపీ అమరావతి జేఏసీ ఛైర్మన్ బొప్పిరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం స్థానిక రెవెన్యూ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎస్ రద్దు, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై ఈనెల 8వ తేది నుంచి దశలవారీగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగులపై అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ఉద్యమిస్తున్నట్లు తెలిపారు. తాము రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తున్నట్లు తెలిపారు. మంగళవారం చిత్తూరు-తిరుపతి కలెక్టరేట్లతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లా కలెక్టరేట్‌ల ఎదుట నిర్వహించిన ధర్నాల్లో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నట్లు తెలిపారు. ఉద్యోగులపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఆరు రాష్ట్రాల్లో సిపిఎస్‌ను రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేస్తుంటే ఒక్క ఏపీ ప్రభుత్వం



మొండిగా వ్యవహరిస్తోందన్నారు. 35-40 యాప్‌లు పెట్టి ఉపాధ్యాయులపై ఒత్తిడి చేయడంతో పాటు బాత్‌రూంలు క్లీనింగ్, వాచ్‌మెన్‌లుగా తయారు చేస్తున్న ప్రభుత్వం ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలన్నారు. సిపిఎస్‌ను రద్దు చేయాలని కోరుతుంటే జీపీఎస్, బీపీఎస్ పేరుతో మోసపుచ్చాలని చూస్తోందన్నారు. సిపిఎస్‌ను రద్దు చేసేంత వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో జేఏసీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ఎండలకు అప్రమత్తంగా ఉండండి : కమిషనర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్

వేసవి ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వైద్యాధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, నగరంలో విస్తత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని నగర కమిషనర్ జె అరుణ ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం నగర పాలక కార్యాలయంలో వేసవి ఎండల తీవ్రత, అవగాహన కార్యక్రమాల నిర్వహణ, అత్యవసర మందుల నిల్వ తదితర అంశాలపై ఎంహెచ్వో డా.లోకేష్, అర్బన్ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పించాలని, వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలపాన్నారు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై కరపత్రాలు ముద్రించి పంచాలన్నారు. తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లు ప్రజలకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. వేసవిలో వచ్చే వ్యాధుల నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, అత్యవసర మందులు నిల్వ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా.లోకేష్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

హౌసింగ్ స్టేజ్ కన్వర్షన్ వేగవంతం చేయండి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్

జగనన్న హౌసింగ్ కాలనీల్లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన స్టేజ్ కన్వర్షన్లను వేగవంతం చేయాలని నగర కమిషనర్ జె అరుణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కమిషనర్ నగర పరిధిలోని బండపల్లి హౌసింగ్ లేఅవుట్‌లో జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం హౌసింగ్ అధికారులు, సూపర్‌వైజర్లు, వార్డు అమినిటీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ కాలనీల్లో ఇళ్ల నిర్మాణాల సంఖ్య పెరగాలని, ఇదే సమయంలో రోజువారి స్టేజ్ కన్వర్షన్లు వేగవంతం చేయాలన్నారు. నిర్మాణాలు వేగంగా పూర్తవుతాయని, నిర్దేశించిన లక్ష్యం పూర్తి చేయగలమని చెప్పారు. అధికారులు రోజువారీ లక్ష్యాలు, వారాంతపు లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. జగనన్న హౌసింగ్ కాలనీల్లో మౌలిక సదుపాయాల పనులపై ఇంజినీరింగ్ శాఖ అధికారులతో సమీక్షించారు. కార్యక్రమంలో డీఈ వెంకట ప్రసాద్, హౌసింగ్ డీఈ వెంకటేశ్వర రావు, ఏఈ శ్రీలత, హౌసింగ్ అధికారులు, వార్డు అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.





పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాట్లపై సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

పాలిటెక్నిక్ కాలేజీల నిర్మాణానికి కృషి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్

జిల్లాలో వ్యవసాయ, పశు సంవర్ధక పాలిటెక్నిక్ కాలేజీల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, ట్రైనీ కలెక్టర్ వై.మేఘ స్వరూప్‌తో కలిసి చౌడేపల్లిలో వ్యవసాయ పాలిటెక్నిక్ కాలేజి, సదుంలో వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజీల నిర్మాణానికి సంబంధించిన అంశాలపై తిరుపతి వెటర్నరీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ రవి, ఎస్టేట్ ఆఫీసర్ నగేష్, గుంటూరు ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం సైంటిస్ట్ సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపల్ నసీరుద్దీన్, పలమనేరు ఆర్‌డిఒ శివయ్య, కలెక్టరేట్ ఇ, జి సెక్షన్ సూపరింటెండెంట్‌లు మురళీ, వెంకటేశ్వర్, సదుం, చౌడేపల్లి తహశీల్దార్లు చంద్రశేఖర్, మాధవ రాజు తదితరులు చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చౌడేపల్లిలో వ్యవసాయ పాలిటెక్నిక్, సదుంలో వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజీల నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. చౌడేపల్లిలో వ్యవసాయ పాలిటెక్నిక్ కాలేజీని తాత్కాలికంగా శుభారామ్ డిగ్రీ కళాశాలలో నిర్వహించడం జరుగుతున్నదని, 43 మంది విద్యార్థులు రెండు బ్యాచులుగా ఉన్నారని, ఈ కళాశాల నిర్మాణానికి 58 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు గుర్తించినట్లు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం సైంటిస్ట్ కలెక్టర్‌కు వివరించారు. సదుంలో వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలను తాత్కాలికంగా ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో నిర్వహిస్తున్నట్లు రెండు సంవత్సరాల కోర్సుకు సంబంధించి 30 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నట్లు, ఈ కాలేజీ నిర్మాణానికి 10 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు గుర్తించారని వెటర్నరీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కలెక్టర్‌కు వివరించారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్

జిల్లాలోని అన్ని గ్రామాల్లో వేసవి దష్ట్యా తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ వై.మేఘ స్వరూప్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయిలతో కలిసి ఆర్‌డబ్ల్యుఎస్ఎస్ఈ శంకర్ బాబు, డీఈ చంద్రా నాయక్, ఏపీఎస్పీడీసీఎల్ డీఈ శ్రీహరి, ఈఈ నాగేశ్వర్, ఈఈ విజయన్, సంబంధిత అధికారులతో వేసవిని దష్టిలో పెట్టుకొని ప్రస్తుత తాగునీటి వనరులు, రానున్న రోజుల్లో తాగునీటి ఎద్దడి రాకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మండలాల్లో తాగునీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకునేందుకు ప్రణాళికను రూపొందించు కోవాలన్నారు. మండల స్థాయిలో ఆర్‌డబ్ల్యుఎస్, ట్రాన్స్ కో ఏఈ, తహశీల్దార్, ఎంపిడిఒలతో మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి తాగునీటి సమస్యకు పరిష్కారం చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రాజెక్టు ప్రారంభమై 13ఏళ్లు

'నడికుడి'...తడబడి..!

రూ.7వేల కోట్లు దాటిన బడ్జెట్ వ్యయం

మెట్ట మండలాల ప్రజల ఆశలు ఆవిరి

నత్తను తలపిస్తున్న 'శ్రీకాళహస్తి' రైల్వేలైన్ పనులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లోని పశ్చిమ మెట్ట మండలాల ప్రజల ఆకాంక్షల శ్రీకాళహస్తి- నడికుడి రైలు మార్గం ఎడమయ్యే ప్రమాదంలో పడింది. ప్రాజెక్టు ప్రారంభమై దాదాపు 13 ఏళ్లు దాటిపోతున్నా అతీగతీ లేని పరిస్థితి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాన భాగస్వామ్యంతో నిర్మించ తలపెట్టిన ఈ రైలు మార్గం గత ప్రభుత్వాల పాలనలో నిర్లక్ష్యానికి గురైంది. 2010-11 బడ్జెట్‌లో రూ.2,450 కోట్ల వ్యయంతో అప్పటి కేంద్రం పచ్చజెండా ఊపింది. 2016 వరకు పనుల్లో పురోగతి లేదు. ఫలితంగా 2020కి పూర్తి కావాలసిన ప్రాజెక్టు పనులు ఇంకా సాగుతూనే ఉన్నాయి. తాజాగా ప్రాజెక్టు వ్యయం రూ.7 వేల కోట్లకు చేరుకోగా 2023-24 బడ్జెట్‌లో బీజేపీ ప్రభుత్వం కేవలం రూ.202 కోట్లు ముష్టి రాల్చడంపై నిపుణులు మండిపడుతున్నారు.

మొదటి దశకే ముచ్చెమటలు


నడికుడి- శ్రీకాళహస్తి రైలు మార్గం మొత్తం నాలుగు దశల్లో పూర్తి కావాల్సి ఉంది. మొదటి దశ పిడుగురాళ్ల నుంచి శావల్యాపురం వరకు 46 కి.మీ, రెండో దశ గుండ్లకమ్మ, దరిశి, ఆత్మకూరు, వెంకటగిరి వరకు 126.16 కి.మీ, మూడో దశ కనిగిరి నుంచి ఆత్మకూరు వరకు 95.55 కి.మీ, నాల్గో దశ వెంకటగిరి నుంచి శ్రీకాళహస్తి వరకు 41 కి.మీ. మొదటి దశగా గుంటూరు జిల్లాలో పిడుగురాళ్ల నుంచి శావల్యాపురం వరకు 46 కి.మీ రైల్వేలైను పూర్తి చేసి ట్రయల్ నిర్వహించి మొదటి దశ పనులు పూర్తి చేశారు. ఇక్కడ ప్రస్తుతం విద్యుదీకరణ పనులు జరుగుతున్నాయి. సింగల్ డీజిల్ రైలు బండి నడుస్తోంది. అయితే మొదటి దశకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ముచ్చెమటలు పట్టాయి. ఇక తక్కిన నాలుగు దశలు పూర్తయ్యేందుకు ఇంకెన్నేళ్లు పట్టేనో మరి.

రైల్వే లైను నిర్మాణ స్వరూపం

ఉమ్మడి గుంటూరు జిల్లా నడికుడి నుంచి చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి వరకు వయా ప్రకాశం, నెల్లూరు మీదుగా 308.76 కి.మీ నిడివి గల ఈ మార్గంలో తొలుత 33 స్టేషన్లు నిర్మించాలని ప్రతిపాదించారు. తాజాగా ఇటీవల మరో నాలుగు కొత్త స్టేషన్ల నిర్మాణానికి రైల్వేశాఖ నోటిఫికేషన్ ఇచ్చింది. దీంతో మొత్తంగా 37 రైల్వేస్టేషన్లు నిర్మిస్తారు. ఈ నాలుగు జిల్లాల్లో 23 మెట్ట మండలాల ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందుకు అవసరమైన 5,189 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి రైల్వేశాఖకు అప్పగించనుంది. ఇప్పటికే గుంటూరు జిల్లాలో 800 ఎకరాలు, ప్రకాశం జిల్లాలో 1,900 ఎకరాలు, నెల్లూరు జిల్లాలో 2,200 భూసేకరణ చేసింది. గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం కూడా అందజేసింది. నెల్లూరు జిల్లాలో భూసేకరణ జరిగినా ఇంత వరకు నష్టపరిహారం అందించకపోవడంతో పనులు ప్రారంభం కాలేదు. ఈ ప్రక్రియను పూర్తయితే కానీ జిల్లాలో రైల్వేలైను నిర్మాణం జరిగే పరిస్థితి లేదు.

ప్రధాన మార్గాలకు ప్రత్యామ్నాయంగా..

న్యూఢిల్లీ- చెన్నై, హౌరా- చెన్నై ప్రధాన మార్గాలకు ప్రత్యామ్నాయంగా ప్రతిపాదించిన శ్రీకాళహస్తి-నడికుడి రైల్వేలైను కొత్త ఆంధ్రప్రదేశ్ అభివద్ధికి



ఎంతగానో దోహదపడనుంది. గుంటూరు జిల్లా నుంచి చిత్తూరు జిల్లా వరకు నిర్మిస్తున్న ఈ మార్గంలో రవాణా సౌకర్యాలు ఎంతగానో మెరుగు పడనున్నాయి. హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, బెంగళూరు, కష్ణపట్నం, ఓబుళాపురం రైల్వే మార్గాలతో అనుసంధానం ఏర్పడనుంది. ఈ రైల్వేలైను పూర్తయితే హైదరాబాద్-చెన్నై, హౌరా- చెన్నై మధ్య రైళ్ల రద్దీ తగ్గే అవకాశముంది. హైదరాబాద్-చెన్నై మధ్య సుమారు 90 కి.మీ దూరం తగ్గనుంది. వరదలు, ప్రకతి విపత్తులు సంభవించిన పరిస్థితుల్లో కోస్తా తీరంలో ప్రస్తుతం వెళ్తున్న హైదరాబాద్-చెన్నై రైల్వే మార్గానికి ప్రత్యామ్నాయంగా ఈ మార్గం ఉపయోగించుకునే అవకాశముంది. గుంటూరు



జిల్లాలో వెనుకబడిన పల్నాడు ప్రాంతం, ప్రకాశం జిల్లాలో పొదిలి, కనిగిరి, పామూరు ప్రాంతం, నెల్లూరు జిల్లాలోని వరికుంటపాడు, ఉదయగిరి, వింజమూరు, ఆత్మకూరు, రాపూరు, వెంకటగిరి మెట్ట ప్రాంతాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుంది.

వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఎంతోమేలు

ఈ రైల్వేలైను పూర్తయితే వెనుకబడిన మెట్ట ప్రాంతాలుగా ఉన్న గుంటూరు జిల్లా పల్నాడు, ప్రకాశం జిల్లా పొదిలి, కనిగిరి, పామూరు, నెల్లూరు జిల్లా ఉదయగిరి, ఆత్మకూరు, వెంకటగిరి ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడుతాయి. రైతులు పండించే వాణిజ్య పంటలు, ఇతర ఉద్యాన పంటలు, పొగాకు, గ్రానైట్ రైల్వే మార్గం ద్వారా నేరుగా పెద్ద పెద్ద నగరాలకు ఎగుమతి చేసుకునే అవకాశం ఉంటుంది. కొత్త రైలు మార్గం ఏర్పడడం ద్వారా ఆయా ప్రాంతాలు అభివద్ధి జరిగే అవకాశాలున్నాయి.

గృహప్రవేశాలు వేగవంతం చేయాలి



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: జగనన్న కాలనీలో గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని హౌసింగ్ ఈఈ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మహాసముద్రం సచివాలయ పరిధిలో జగనన్న కాలనీలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఈఈ మాట్లాడుతూ గృహ లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి గృహప్రవేశాలు చేపట్టాలని, ప్రభుత్వం అందించే బిల్లులు పొందేందుకు తగిన ప్రతిపాదనలను సిద్ధం చేసి హౌసింగ్ సిబ్బందికి అందజేసి బిల్లులు పొందే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ గణశేఖర్ రెడ్డి, సచివాలయ సైట్ ఇంజినీర్ అజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేపు మెగా వైద్య శిబిరం



ప్రజాశక్తి-గుడిపల్లి: మండలంలోని రాళ్ళ గంగమాంబ దేవస్థాన ప్రాంగణంలో నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు పురస్కరించుకొని ఉచిత వైద్య శిబిరం ఈనెల 20వ తేదీ ఎన్టీఆర్ ట్రస్ట్, కేర్ హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహిస్తున్నట్లు మండల టిడిపి కన్వీనర్ ఇన్‌ఛార్జ్ హేమాంబర్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హేమాంబర్ గౌడ్ మాట్లాడుతూ మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనే రోగులకు ఉచిత మందులు, రవాణా సౌకర్యం, భోజన వసతి పార్టీ నాయకులు కల్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఉచిత ఆపరేషన్లకు సిఫారసులు కూడా చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

ఉచిత వేసవి శిక్షణా తరగతులు



ప్రజాశక్తి-పలమనేరు: తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో సాయి గార్డెన్ సిటీలోని కళామందిరంలో ఉచిత వేసవి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు పి.తులసినాథం నాయుడు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం తులసినాథం నాయుడు మాట్లాడుతూ ఒకటి నుండి 7వ తరగతి విద్యార్థులకు మే నెల 1 నుంచి 30వ తేదీ వరకు ఉదయం 9 నుండి 10.30 గంటల వరకు తరగతులు నిర్వహిస్తామన్నారు. రోజుకొక కథ, పద్యం, స్ఫూర్తి, వ్యక్తిత్వ వికాస సంభాషణ చెప్పడం జరుగుతుందన్నారు. అలాగే తెలుగు భాష గొప్పతనాన్ని చెబుతామన్నారు. పిల్లలను తరగతులకు పంపాలనుకునే తల్లిదండ్రులు ఈనెల 25వ తేదీ లోపు 9346249011 కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

నేటి నుంచి 'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: నేటి నుంచి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీఓ హరిప్రసాద్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలోని చికురుపల్లి సచివాలయం, గుండ్ల కట్టమంచి గ్రామంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో బుధవారం ఎమ్మెల్యే ఎం.ఎస్.బాబు పాల్గొంటారన్నారు. మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

వైఎస్ఆర్ కంటి వెలుగు పేదలకు వరం



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్ఆర్ కంటివెలుగు పథకం పేదలకు వరం అని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి విజయచందర్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వెంగంవారి పల్లె, కడప నత్తం గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి వైద్యులు సురేందర్ రెడ్డి 54 మందికి పరీక్షలు చేసి అవసరమైన వారిని ఆపరేషన్ కొరకు ఎంపికచేశారు. వైద్య విద్యాధికారిణి సావిత్రి ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తూ అసంక్రమిత వ్యాధులు రాకుండా ఉండుటకు జీవన శైలిలో మార్పులు రావాలని, జ్వరాల నివారణ, ఫ్రైడే డ్రై డే, పరిసరముల పరిశుభ్రత గురించి, కరోనా నిబంధనలు పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి ఇన్‌బా మౌనిక, ఎఎన్ఎం సుజాత సుశీల, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'పెద్దల' పండుగ




ప్రజాశక్తి-సోమల: ముస్లింల పవిత్ర రంజాన్ మాసంలో వచ్చే పెద్దల పండుగ(సబే కధర్) ను మండలంలోని ముస్లిం సోదరులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. సాయంత్రం 6 నుంచి మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు చేసి రాత్రి 10 గంటలకు బూంది ప్రసాదాన్ని ప్రజలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసంలో పెద్దల పండుగ సందర్భంగా మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు చేసి పెద్దలకు నైవేద్యంగా బూందీని సమర్పించడం జరుగుతుందని, రాత్రి అంతా జాగారం చేసి ప్రార్థనలు చేయడం జరుగుతుందని తెలిపారు. సోమల, కందూరు, పెద్ద ఉప్పరపల్లి, నంజంపేట, నవాబ్ పేట, వంగసాని వారి పల్లి, ఇరికిపెంట గ్రామాలలో పెద్దల పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు.

చలివేంద్రం ప్రారంభం




ప్రజాశక్తి-సోమల: స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. రెండు కడవలను ఉంచి రోజూ కార్యాలయానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు మినరల్ వాటర్ కుండలలో నింపనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో డిటి ప్రకాష్, వీఆర్వో శ్రీజ, వెంకటరమణ, సిబ్బంది గోపాల్, వీఆర్ఏలు పాల్గొన్నారు.

ఎండ తీవ్రతకు జాగ్రత్తలు తీసుకోండి



డాక్టర్ సురేఖ పచ్చికాపల్లం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో మండల ప్రజలు ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని పచ్చికాపల్లం ప్రాథమిక వైద్యాధికారిణి సురేఖ మంగళవారం తెలిపారు. ఈ క్రింది జాగ్రత్తలు పాటిస్తే ఎండ తీవ్రతను అధిగమించవచ్చని చెప్పారు. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు నెత్తికి టోపీ లేదా రుమాలును ఉపయోగించాలి. తెలుపురంగు కాటన్ వస్త్రాలను ధరించాలి. కళ్ళ రక్షణకు సన్ గ్లాసెస్ ఉపయోగించాలి. వీలైనంత వరకు ఇంట్లో ఉండటానికి ప్రయత్నించండి. దాహం వేయకపోయినా తరుచుగా నీటిని తాగండి. ఉప్పుకలిపిన మజ్జిగ, గ్లూకోజు, ఓఆర్ఎస్ కలిపిన నీటిని తాగవచ్చును. వడదెబ్బకు గురైన వారు సాధారణ స్థితికి రానిచో, దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలి. ఎండలో నుంచి వచ్చిన వెంటనే నీరు, నిమ్మరసం, కొబ్బరినీరు వంటివి తీసుకోవాలి. తీవ్రమైన ఎండలో బయటికి వెళ్ళినప్పుడు తల తిరుగుట, వాంతులు, ఇతర అనారోగ్య సమస్యలు ఏర్పడితే వెంటనే దగ్గరలోని వైద్యులను సంప్రదించండి. ఇంటి వాతావరణం చల్లగా ఉంచుకోండి. ఫ్యాను వాడండి. చల్లని నీరుతో స్నానం చేయండి. తక్కువ ఖర్చుతో కూడిన చల్లదనానికి ఇంటి పైకప్పుల పై వైట్ పెయింట్, కూల్ రూఫ్ టెక్నాలజీ, క్రాస్ వెంటిలేషన్, థర్మోకోల్ ఇన్సులేషన్‌ను ఉపయోగించండి. మేడపైన, ఇంట్లో మొక్కలు ఉంటే భవనాన్ని చల్లగా ఉంచి ఉష్ణతాపాన్ని తగ్గిస్తాయి. తగినన్ని నీళ్లు తాగుతూ పైన తెలిపిన జాగ్రత్తలు తీసుకుంటే ఈ వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆమె తెలిపారు.



మరోసారి అధికారంలోకి రావడం ఖాయం: మంత్రి రోజా



ప్రజాశక్తి-నగరి: మరోమారు అధికారంలోకి రావడం ఖాయమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. మంగళవారం నగరి మున్సిపాలిటీ 20వ వార్డు సత్రవాడ దళితవాడలో ఆమె గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికులు ఆమెను గజమాలలతో సత్కరించి ఆహ్వానించారు. పదిరోజులు రోజా ఛారిటబుల్ ట్రస్టు నిర్వహించిన నేత్ర వైద్య శిబిరంలో చికిత్స పొందిన వృద్ధులు ఆనందంగా వచ్చి మంత్రికి హారతులు ఇచ్చి దిష్ఠితీయడం ప్రత్యేకతను సంతరించుకుంది. గడపగడపకు వెళ్లి ప్రభుత్వం వారికి అందిస్తున్న సంక్షేమాన్ని వివరించారు. అందించిన సంక్షేమాన్ని గణాంకాలతో వివరించే బుక్‌లెట్‌ను వారికి అందజేశారు. సంక్షేమ పథకాల అమలులో ఏవైనా సమస్యలున్నాయా, పథకాల లబ్ది సక్రమంగా అందుతోందా అంటూ నివాసితులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఆమె దృష్టికి తెచ్చిన సమస్యలను అక్కడికక్కడే అధికారుల ద్వారా పరిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పీజీ నీలమేఘం, వైస్ ఛైర్మన్ బాలన్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకష్ణన్, జిల్లా నేత అనుబంధ సంఘం అధక్షులు కన్నాయిరం, మున్సిపల్ సచివాలయ కన్వీనర్ దయానిధి, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, సీఐ శ్రీనివాసంతి, నాయకులు, మెప్మా సిబ్బంది, సచివాలయ అధికారులు, వాలంటీర్లు, గహసారథులు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారని ఎమ్మెల్యే వెంకటే గౌడ అన్నారు. మంగళవారం తుర్లపల్లి సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తుర్లపల్లి, నగిరేపల్లె, గుమ్మరాజు పల్లి, మల్లసముద్రం గ్రామాల్లో ఎమ్మెల్యే వెంకటే గౌడ, జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు గహాలను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను పూర్తిగా నెరవేర్చామని, పేద ప్రజల, రాష్ట్ర అభివద్ధికి కషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డప్ప, స్థానిక సర్పంచ్ మురళి, రవికుమార్, మార్కెటింగ్ ఛైర్మన్ హేమంత్ రెడ్డి, మండల కన్వీనర్ బాగారెడ్డి, ప్రహ్లాద, సింగల్ విండో ఛైర్మన్ ఓబుల్ రెడ్డి, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి కార్యకర్తలు, పంచాయతీ నాయకులు, సచివాలయం కన్వీనర్లు, గహసారథులు పాల్గొన్నారు.

పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలి | ప్రజా సంఘాల నాయకులు



ప్రజాశక్తి-పలమనేరు: పుంగనూరు పట్టణంలో అంబేద్కర్ ఫ్లెక్సీల విషయంలో అనవసరంగా జోక్యం చేసుకొని దళిత నాయకులను కొట్టి, అవమానపరిచి, స్టేషన్‌కు తరలించిన పోలీసు అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అందులో భాగంగా మంగళవారం పలమనేరు పట్టణంలో జాతీయ మానవ హక్కుల కార్యాలయంలో మోహన్ బాబు అధ్యక్షతన వివిధ ప్రజా సంఘాల నాయకులు పుంగనూరులో దళిత నాయకులపై జరిగిన దాడిని నిరసిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మానవ హక్కుల జిల్లా అధ్యక్షులు డివి మునిరత్నం మాట్లాడుతూ అంబేద్కర్ ఫ్లెక్సీలు కట్టిన విషయాన్ని పోలీసులు అడుగుతున్న సందర్భంలో సానుకూలంగా సమాధానం చెబుతున్న దళిత నాయకులను చొక్కా పట్టుకొని ఈడ్చుకుంటూ, కొడుతూ స్టేషన్‌కు తరలించడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో ఏపీ ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు మద్దెల సుబ్రహ్మణ్యం, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అన్వార్ ఈశ్వర్, సిఐటియు పట్టణ అధ్యక్షులు పాదం సుబ్రహ్మణ్యం, మానవ హక్కుల నాయకులు వేలాయుధం, పార్థసారథి, మహిళా నాయకురాలు హేమావతి, సరస్వతి, మునెమ్మ, పాల రైతు సంఘం నాయకులు సుబ్రహ్మణ్యం, బిల్డింగ్ అసోసియేషన్ నాయకులు మునుస్వామి, శ్రీనివాసులు, రైతు సంఘం నాయకులు భాస్కర్ రెడ్డి, వివిధ ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

నేటి పేయదూడలే రేపటి మేలుజాతి ఆవులు

జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ప్రభాకర్



ప్రజాశక్తి-కార్వేటినగరం: నేటి పేయదూడలే రేపటి మేలుజాతి పాడి ఆవులని పశుసంవర్ధక జిల్లా జాయింట్ డైరెక్టర్ ప్రభాకర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సీకాయపట్టిడ గ్రామంలో సర్పంచ్ సర్వేశ్వర్ ఆధ్వర్యంలో మేలుజాతి పేయ దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక జిల్లా జాయింట్ డైరెక్టర్ మాట్లాడుతూ మేలుజాతి దూడల ఆరోగ్య పరిరక్షణ రైతులకు ఎంతో అవసరమని తెలిపారు. మేలు జాతి దూడలకు ఆరోగ్యకరమైన మేలు జాతి కోడెల వీర్యం అవసరమని, అది ప్రభుత్వ పశువైద్యశాలలో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. పశువులు ఎదకు వచ్చిన 12 గంటల్లోపు ప్రభుత్వ పశువైద్య ఆస్పత్రికి తీసుకెళ్లి కత్రిమ గర్భదారణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దూడ పుట్టిన అర గంట తరువాత ముర్రు పాలను పట్టించాలని, ముర్రుపాల విషయంలో రైతులు అపోహలు వీడాలని సూచించారు. పాడి రైతుల సౌకర్యార్థం పేయ దూడలు జన్మించే పరిజ్ఞానం ఉందన్నారు. డిప్యూటీ డైరెక్టర్ వాసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల అభివద్ధికి రాయితీపై దాణా అందిస్తుందని తెలిపారు. అలాగే పశువుల అత్యవసర చికిత్సకు 1962 నెంబర్ వాహనాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పాడి పశువుల సంరక్షణపై చొరవ చూపాలన్నారు. అనంతరం మేలుజాతి దూడల ప్రదర్శనలో ఎంపికైన యజమానులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిన్న, శ్రీనివాసులునాయుడు, ధర్మయ్య, డివిజినల్ పశువైద్యాధికారి గోవిందయ్య, డాక్టర్ బాలసుబ్రమణ్యం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాశక్తి-పులిచెర్ల: ఆధార్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి శ్రీబాబు కోరారు. మంగళవారం పులిచెర్ల మండలం పోశంవారిపల్లిలో ఆధార్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీబాబు మాట్లాడుతూ 2006-2016 మధ్య ఆధార్ కార్డు పొందిన వారు తప్పకుండా రెన్యువల్ చేసుకోవాలన్నారు. వద్ధులు, వికలాంగులు, చిన్న పిల్లల సౌకర్యార్థం ఆధార్ క్యాంపును ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. డిజిటల్ అసిస్టెంట్ గౌతమి, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, ప్రజలు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ



ప్రజాశక్తి-వి.కోట: పాలకులు విస్మరించినా.. సేవే పరమావధిగా భావించి కిరణ్ ఫౌండేషన్ అధినేత కోట్ల కిరణ్ కుమార్ రెడ్డి సుమారు 2500 కుటుంబాలకు మంగళవారం రంజాన్ తోఫాను అందజేశారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం రంజాన్ పండుగ సందర్భంగా పేద ప్రజలకు రంజాన్ తోఫాను అందజేసేవారన్నారు. అయితే కాలానుగుణంగా ఆ పథకం రద్దు కావడంతో పేద ప్రజలు నిరుత్సాహపడకూడదన్న ఉద్దేశంతో కొంగాటం పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాలలో, వి.కోట మండలంలోని పేద మైనారిటీలకు తన ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫాను అందజేసినట్లు తెలిపారు. సుమారు రూ.2 వేల వస్తువులను పండుగ కానుకలను అందజేశారు. తన సంపాదనలో కొంతమేర పేద ప్రజలకు రాజకీయాల కతీతంగా సేవా కార్యక్రమాలకు వెచ్చించడంతో తమకుటుంబానికి సంతృప్తి కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కిరణ్ కుమార్ రెడ్డి కుటుంబీకులు, పంచాయతీ నలుమూలల నుంచి అభిమానులు పాల్గొన్నారు.

పోషకాహారం...



ప్రజాశక్తి-పలమనేరు: స్థానిక ఎన్జీఓ హోం, గంగవరం మండల పరిషత్ కార్యాలయం వద్ద టీబీ వ్యాధితో బాధపడుతున్న వారికి పలమనేరు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో స్థానిక దాతలు శ్రీపురం సీతారామయ్య, శేషు నరసింహులు శెట్టి, బి.నాగరాజు గుప్తాల సహకారంతో 6 నెలలు, నెలకోసారి కందిపప్పు, గోధుమ పిండి, సెనగలు, రాగిపిండి, నూనె, సెనగ గింజలు, కోడి గుడ్లు తదితర పోషకాహారం అందజేసే 5వ నెల కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. మాట్లాడిన వక్తలు వ్యాధి గ్రస్తులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మరింత మందికి సహకారం అందించడానికి సేవా సంస్థలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఎన్జీఓ సంఘం అధ్యక్షులు ఆనంద బాబు, పీపీఎస్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం పిళ్లై, కార్యదర్శి నరసింహులు, డాక్టర్ నారాయణ స్వామి, వైద్య శాఖ సిబ్బంది జగదీశ్వరి, గౌతమి, విజయకుమార్, జ్యోతీశ్వర్, పీపీఎస్ సభ్యులు, నారాయణ రెడ్డప్ప, సుబ్రహ్మణ్యం, విజయకుమార్, సాంబయ్య, శ్యామ్ రాజ్, రామచంద్ర, నిసార్, పొన్నుడి, ధర్మయ్య, పాండు రంగ, మురళి తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన



ప్రజాశక్తి-నగరి: అగ్నిప్రమాదాల నివారణపై పట్టణ పరిధిలోని వైట్ హౌస్ ఫ్యాక్టరీలో కార్మికులకు అగ్నిమాపక సిబ్బంది అవగాహన కల్పించారు. మంగళవారం అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఫ్యాక్టరీకి వెళ్లిన అగ్నిమాపక అధికారులు అగ్నిప్రమాదాల నివారణ, మంటలను అదుపుచేసే ప్రక్రియలపై కార్మికులకు అవగాహన ఏర్పరిచారు. కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి మస్తాన్, సిబ్బంది కేబీబీ ప్రతాప్, డీసీ రాజు, ప్రవీణ్‌కుమార్, విజయ్, మల్లికార్జున, ప్రకాష్, కోటేశ్వరరావు, మధు, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

పశుగ్రాసం లారీలో మంటలు



ప్రజాశక్తి-వి.కోట: మండల పరిధిలోని కారకుంటలో విద్యుత్ వైర్లు తగిలి పశుగ్రాసం తరలిస్తున్న లారీలో మంటలు చెలరేగాయి. స్థానికులు అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికుల కథనం మేరకు వివరాలు... మంగళవారం ఉదయం పశుగ్రాసం దించేందుకు గ్రామంలోకి వచ్చిన లారీ తిప్పుకునే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి మంటలు చెలరేగాయి. క్షణాల వ్యవధిలో లారీ మొత్తం మంటలు అలుముకున్నాయి. దీంతో మంటలు అలముకున్న 30 దిమ్మెలను లారీలో నుంచి గ్రామం మధ్యలో కిందకు పడేశారు. దీంతో పొగలు అలుముకుని గ్రామ ప్రజలు ఇబ్బందులకు లోనయ్యారు. సమాచారం అందుకున్న కుప్పం ఫైర్ సిబ్బంది కారకుంట గ్రామానికి చేరుకుని మంటలను అదుపు చేసే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు. స్థానికులు అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పి ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

ఆవు మృతి



ప్రజాశక్తి-సోమల: వేసవి ఎండ తీవ్రతకు చెట్టు నీడన ఆవును కట్టేసిన రైతన్నకు నీడనిస్తుందనుకున్న చెట్టు ఆవు మీద పడి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాలు... మంగళవారం మండలంలోని కందూరు పంచాయతీ పగడాల వారి పల్లెకు చెందిన వెంకటరమణ అనే రైతు నిండు గర్భంతో ఉన్న ఆవును ఎండ వేసవి తాపానికి తన ఇంటికి సమీపంలోని నీడనిచ్చే చెట్టు క్రింద కట్టేశాడు. మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ఉన్నట్టుండి చెట్టు ఆవు మీద పడటంతో ఆవు గట్టిగా అరిచింది. దీంతో సమీపంలోని రైతులు, ప్రజలు సంఘటనా స్థలానికి వెళ్లి చెట్టును పక్కకు తొలగించి ఆవును పరీక్షించగా అప్పటికే మృతి చెందిందని గ్రామస్తులు తెలిపారు. మతి చెందిన ఆవు రూ.60 వేల విలువ చేస్తుందని ప్రభుత్వం రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సంక్రమణ వ్యాధులపై అవగాహన



ప్రజాశక్తి-పూతలపట్టు: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ విద్యాధికారి రాజేంద్రప్రసాద్ మంగళవారం పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని పోలవరం పంచాయతీ చింత మాకులపల్లి గ్రామం, పోలవరం హైస్కూల్‌లో వివిధ రకాల సంక్రమణ, అసంక్రమణ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహార ఆవశ్యకతపై, ఫ్రైడే డ్రైడే ప్రాముఖ్యత, రక్తహీనత రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వడదెబ్బ, సీజనల్ వైరస్ జ్వరాలపై గ్రామ ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ సూర్య ప్రకాష్, టీచర్స్ ప్రేమలత, హెల్త్ సెక్రటరీ శాంతమ్మ, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-సోమల: మండలంలో మూడు వాలంటీర్ పోస్టులకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఎంపీడీఓ నాగరాజు మంగళవారం తెలిపారు. సోమల, ఎస్ నడింపల్లి, ఇరికిపెంట పంచాయతీలలో మూడు వాలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నామని, ఈనెల 23వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సంబంధిత సచివాలయంలోని సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

టియన్ కుప్పంలో 'ఇదేం ఖర్మ..మన రాష్టానికి'



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలం కడపనాతం పంచాయతీ పరిధిలోని టియన్ కుప్పం గ్రామాల్లో మంగళవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలు, పెరిగిన నిత్యావసర వస్తువుల రేట్లపై అవగాహన కల్పిస్తూ ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి, శేషు, రాజేష్, అమర, శ్రీనివాస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ



ప్రజాశక్తి-గూడూరు టౌన్: రంజాన్ సందర్భంగా షేక్ రియాజ్ అహ్మద్ మంగళవారం 100 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. తమ్ముళ్లు ఇలియాజ్ అహ్మద్, హఫీజ్ అహ్మద్‌లతో కలిసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎమ్ ఎఫ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మగ్దూమ్, లయన్ షేక్ రియాజ్ అహ్మద్, ఇలియాజ్ అహ్మద్, హఫీజ్ అహ్మద్, హుస్సేన్, షానవాజ్, మగ్దమ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు



ప్రజాశక్తి- వరదయ్యపాలెం: వరదయ్యపాలెం పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దష్టిలో పెట్టుకొని రహదారులపై ప్రమాదాలు జరగకుండా నివారణ కోసం ప్రమాద సూచికలను ఎస్సై నాగార్జునరెడ్డి ఏర్పాటు చేశారు. రాచకండ్రిగ, కడూరు క్రాస్, ఉబ్బలమడుగు పోవు దారిలో రాజీవ్ నగర్ మసీదు సమీపంలో చర్యలు చేపట్టారు. ద్విచక్ర వాహనాల్లో విన్యాసాలు చేసే వారిని, మద్యం సేవించి అతివేగంగా నడిపే వారిపై నిఘా పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

13న జాతీయ లోక్ అదాలత్



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: వచ్చేనెల 13న జరగబోవు జాతీయ లోక్ అదాలత్ జయప్రదం చేయాలని పుత్తూరు మండల న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, సీనియర్ సివిల్ జడ్జి ఎస్.సి.రాఘవేంద్ర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీ మార్గంలో కేసులు పరిష్కరించుకోవడంతో సమయం, ధనం ఆదా అవుతుందన్నారు. లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని.. దానిపై అప్పీల్ ఉండదని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా న్యాయవాదులు సహకరించాలని కోరారు.

త్రిశూలం ఊరేగింపు

ప్రజాశక్తి-సోమల: స్థానిక స్వయం ఈశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారి త్రిశూలాన్ని పురవీధులలో ఊరేగించారు. ప్రతిరోజూ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి అనంతరం స్వామివారి త్రిశూలాన్ని నాలుగు వీధులలో ఊరేగించడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా మంగళవారం త్రిశూలాన్ని గ్రామంలో ఊరేగించారు. అనంతరం రాత్రి శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను పురవీధులలో పుష్ప పల్లకిలో ఊరేగించారు.



